అనుదినం... జనపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

# జేఎన్‌టీయూలో వాలీబాల్ లీగ్ పోటీలు

**నవతెలంగాణ-రామగిరి**



విద్యార్థులు తమ దినచర్యలో అకడమిక్స్‌తో పాటు క్రీడలను కూడా చేర్చు కోవాలని మంథని జేఎన్ టీయూ ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం. ఉదయ్‌కుమార్ పిలుపునిచ్చారు. 'మై భారత్' ఆధ్వర్యంలో ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా జరిపే జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని వాయిదా పడిన వాలీబాల్ లీగ్ పోటీలను కళాశాలలోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య క్రీడా ప్రాంగణంలో నిర్వహించారు.'మై భారత్' పెద్దపల్లి జిల్లా వాలంటీర్ రేశవేన మహేష్ అధ్యక్షతన జరిగిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైస్ ప్రిన్సిపాల్, మొదటి బహుమతిని నాల్గవ సంవత్సరం విద్యార్థులకు, ద్వితీయ బహుమతిని రెండవ సంవత్సరం విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి సుమన్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్లు పింగిళి కష్టారెడ్డి, సునీల్ కుమార్, యువజన వాలంటీర్ వై. రాహుల్ పాల్గొన్నారు.

సాక్షి

# చదువుతో పాటు క్రీడలు అవసరం



**బహుమతి ప్రదానం చేస్తున్న వైస్ ప్రిన్సిపాల్**

**రామగిరి:** విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అవసరమని మంథని జేఎన్టీయూ వైస్ ప్రిన్సిపాల్ ఎం.ఉదయ్‌కుమార్ అన్నారు. మై భారత్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని వాలీబాల్ లీగ్ పోటీలను బుధవారం కళాశాలలోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య క్రీడా ప్రాంగణంలో నిర్వహించారు. మై భారత్ పెద్దపల్లి జిల్లా వలంటీర్ మహేశ్ అధ్యక్షతన జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ హాజరయ్యారు. ప్రథమ బహుమతిని నాలుగో సంవత్సరం, ద్వితీయ బహుమతిని రెండో సంవత్సరం విద్యార్థులకు అందించారు. పరిపాలనాధికారి సుమన్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్లు పింగిళి కృష్ణారెడ్డి, సునీల్‌కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

04/09/2025 | Peddapalli | Page : 3
Source : https://epaper.sakshi.com/

# క్రీడలతో విద్యార్థుల భవిష్యత్ మరింత ప్రకాశవంతం

## – మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం. ఉదయ్కుమార్



**రామగిరి, సెప్టెంబర్ 03 (మనం న్యూస్):** ఇంజనీరింగ్ విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు క్రీడలను కూడా దినచర్యలో భాగం చేసుకోవాలని మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం. ఉదయ్కుమార్ పిలుపునిచ్చారు. హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్చంద్ జయంతి సందర్భంగా జరిపే జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని వర్షాల కారణంగా వాయిదా పడిన వాలీబాల్ లీగ్ పోటీలు బుధవారం కళాశాల మోక్షగుండం విశ్వేశ్వరయ్య క్రీడా ప్రాంగణంలో జరిగాయి. మై భారత్ పెద్దపల్లి జిల్లా వాలంటీర్ రేశవేన మహేష్ అధ్యక్షతన జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ ఉదయ్కుమార్ ముఖ్య అతిథిగా హాజరై, ప్రథమ బహుమతిని నాలుగవ సంవత్సరం విద్యార్థులకు, ద్వితీయ బహుమతిని రెండవ సంవత్సరం విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యార్థులు మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండేందుకు యూనివర్సిటీ టైమ్టేబుల్లో క్రీడలను భాగం చేశారు. ప్రతి విద్యార్థి కనీసం ఒక ఆటలో చురుకుగా పాల్గొని ఫిట్నెస్ను పెంపొందించుకోవాలి. క్రీడల్లో రాణిస్తేనే చదువులోను రాణించగలరు అని సూచించారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి సుమన్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్లు పింగిళి కృష్ణారెడ్డి, సునీల్ కుమార్, మై భారత్ యువజన వాలంటీర్ వై. రాహుల్, విద్యార్థులు పాల్గొన్నారు.

మనం

https://www.manamepaper.com/clip/127254

Karimnagar (4-9-2025)

నమస్తే తెలంగాణ

# క్రీడలను దినచర్యలో భాగం చేసుకోవాలి

రామగిరి, సెప్టెంబర్ 3 : ఇంజినీరింగ్ విద్యార్థులు అకడమిక్స్‌తోపాటు క్రీడలను దినచర్యలో భాగం చేసుకోవాలని మంథని జేఎన్‌టీయూ వైస్ ప్రిన్సిపాల్ ఉదయ్ కుమార్ సూచించారు. మై భారత్ ఆధ్వర్యంలో హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జయంతి రోజున జరిపే జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని వర్షాల వల్ల వాయిదా పడిన వాలీబాల్ లీగ్ పోటీలను బుధవారం కళాశాలలోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య క్రీడా మైదానంలో నిర్వహించారు. మై భారత్ పెద్దపల్లి జిల్లా వలంటీర్ దేశవేన మహేశ్ అధ్యక్షతన జరిగిన బహుమతి ప్రదానోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రథమ బహుమతిని నాల్గో సంవత్సరం, ద్వితీయ బహుమతిని రెండో సంవత్సరం విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో పరిపాలనాధికారి సుమన్ రెడ్డి, పీడీ పింగిలి కృష్ణారెడ్డి, సునీల్ కుమార్, మై భారత్ యువజన వలంటీర్ రాహుల్, విద్యార్థులు పాల్గొన్నారు.



విజేతలతో కళాశాల యాజమాన్యం

04/09/2025 | Peddapalli | Page : 2
Source : https://epaper.ntnews.com/

సాక్షి

# చదువుతో పాటు క్రీడలు అవసరం



బహుమతి ప్రదానం చేస్తున్న వైస్ ప్రిన్సిపాల్

రామగిరి: విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అవసరమని మంథని జేఎన్టీయూ వైస్ ప్రిన్సిపాల్ ఎం.ఉదయ్‌కుమార్ అన్నారు. మై భారత్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని వాలీబాల్ లీగ్ పోటీలను బుధవారం కళాశాలలోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య క్రీడా ప్రాంగణంలో నిర్వహించారు. మై భారత్ పెద్దపల్లి జిల్లా వలంటీర్ మహేశ్ అధ్యక్షతన జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ హాజరయ్యారు. ప్రథమ బహుమతిని నాలుగో సంవత్సరం, ద్వితీయ బహుమతిని రెండో సంవత్సరం విద్యార్థులకు అందించారు. పరిపాలనాధికారి సుమన్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్లు పింగిళి కృష్ణారెడ్డి, సునీల్‌కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

04/09/2025 | Peddapalli | Page : 3
Source : https://epaper.sakshi.com/

ఈనాడు
epaper.eenadu.net

# క్రీడలతో మానసికోల్లాసం



విద్యార్థులతో వైస్ ప్రిన్సిపల్ ఉదయ్‌కుమార్

**కమాన్‌పూర్(సెంటినరీకాలనీ), న్యూస్‌టుడే:** క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని, తద్వారా చదువుపై ఏకాగ్రత పెరుగుతుందని వైస్ ప్రిన్సిపల్ ఉదయ్‌కుమార్ పేర్కొన్నారు. మై భారత్ ఆధ్వర్యంలో హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జయంతి రోజున జరిపే జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని వర్షాలతో వాయిదా పడిన వాలీబాల్ లీగ్ పోటీలను కళాశాలలోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య క్రీడా ప్రాంగణంలో బుధవారం నిర్వహించారు. మై భారత్ జిల్లా వాలంటరీ మహేశ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను వైస్ ప్రిన్సిపల్ అందించారు. పరిపాలనాధికారి సుమన్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్లు కృష్ణారెడ్డి, సునీల్‌కుమార్, మై భారత్ వాలంటరీ రాహుల్ పాల్గొన్నారు.

Date : 04/09/2025 EditionName : TELANGANA( PEDDAPALLE ) PageNo : 02

సూర్య
www.suryaa.com
04 Sep 2025 - Page 13

# విద్యార్థులు తమ దినచర్యలో అకాడమిక్స్ తో పాటు క్రీడలను చేర్చుకోవాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఇంజనీరింగ్ విద్యార్థులు తమ దినచర్యలో అకాడమిక్స్ తో పాటు క్రీడలను చేర్చుకోవాలని మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం. ఉదయ్ కుమార్ పిలుపునిచ్చారు. మై భారత్ ఆధ్వర్యంలో హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ జయంతి రోజున జరిపే జాతీయ క్రీడా దినోత్స వాన్ని పురస్కరించుకొని వర్షాల వల్ల వాయిదాపడిన వాలీబాల్ లీగ్ పోటీలను కళాశాలలోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య క్రీడా ప్రాంగణంలో బుధవారం నిర్వహించారు. మై భారత్ పెద్దపల్లి జిల్లా వాలంటీర్ రేశవేన మహేష్ అధ్యక్షతన జరిగిన బహుమతి ప్రధానోత్సవ' కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రథమ బహుమతిని నాలుగవ సంవత్సరం, ద్వితీయ బహుమతిని రెండవ సంవత్సరం విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్స్ పాల్ ఎం. ఉదయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉంచేందుకు ' యూనివర్సిటీ టైం టేబుల్ లో క్రీడలను చేర్చడం జరిగిందన్నారు. ప్రతి విద్యార్థి ఏదో ఒక ఆటను ఆడి ఫిట్నెస్ ను పెంచుకోవాలని సూచించారు. క్రీడల్లో చురుకుగా రాణిస్తేనే చదువులోను రాణిస్తారన్నారు.